చిన వాచిక సంకలనం

12285

శ్రీ

దీనపోషకశతకము

ఇది

శ్రీపీఠికాపురసంస్థానాధీశ్వరులగు

మహారాజరాజశ్రీ

శ్రీ రాజా రావు వేంకటకుమారమహీపతి

సూర్యారావు బహదరు ప్రభువువారి

సేవకుఁడగు

దాసరి లక్ష్మణస్వామిచే

రచియింపఁబడినది.

శ్రీ

సీ. సత్యవాదులఁ దన ♦ సాన్నిధ్యమునఁ జేర్చి
కరుణతోఁ బ్రోచెడి ♦ ఘనయశుండు
బీదసాదల నెల్ల ♦ బిడ్డలరీతిని
మది నెంచి పోషించు ♦ విదితగుణుఁడు
దానధర్మముల నీ ♦ ధరణీవరులలోనఁ
బ్రఖ్యాతిఁ గనినధ ♦ రా[illegible]మాణుఁడు
చాలినద్రవ్యవ ♦ స్త్రంబు లెల్ల నొసంగి
సేవకావళిఁ గాచు ♦ భూవిభుండు
ఎట్టియాపదనైన ♦ నేవేళనైనను
నన్నృత మాడనియట్టి ♦ యనఘశీలుఁ
డాతత ప్రేమ బ ♦ రాతముల్ హెచ్చింపు
చును బంధువర్గము ♦ నమ్మనుచునొడయుఁ
డాధారరహితులై ♦ యడలునానాథలఁ
బలువురఁ గృపఁ గాచు ♦ పార్థివేంద్రుఁ
డఖిలశాస్త్రంబుల ♦ నరసి తద్రసము నా
మూలాగ్రముగఁ గ్రోలు ♦ పుణ్యచరితుఁ
డభినవభోజుఁడం ♦ చాంధ్రులు వొగడంగఁ
బీఠికాపుర మేలు ♦ ప్రియతముండు

బాలురవిద్యాభి • వర్ధనం బెదఁ గోరి
విత్త మెక్కుడు వెచ్చ • పెట్టుఘనుఁడు
దీనుల రక్షింప • దివ్యసౌధంబులఁ
బలుచోట్ల నిర్మించు • భవ్యతముఁడు
రావుగంగాధర • రాజేంద్రునకు మంగ
యాంబాసతీమణి • కాత్మజుండు
పరమసాధ్వి యటంచుఁ • బ్రస్తుతిఁగన్న ల
క్ష్మిచిన్నయాంబకు • జీవితేశుఁ

గీ. దధికకృపతోడ మమ్మేలు • నధిపవర్యుఁ
డయిన వేంకటసూర్యరా • యక్షితీంద్రు
సతిసుతులతోడ నత్యంత • సౌఖ్య మొసఁగి
పరమపిత ప్రోచుఁగావుతఁ • గరుణచేత.

సీ. ధర్మాత్ముఁడే గాక • తనమనోవాక్కాయ
కర్మంబు లోకరీతిఁ • గలుగుఘనుఁడు
తనవార లితరులం • చును భేద మెంచక
తగురీతిఁ జూచు న • త్తమయశుండు
పరులకష్టము లెల్లఁ • బలుమాఱు తనవిగా
మది నెంచి చరియించు • మాన్యతముఁడు
వేంకటరమణయాం • బికకళత్రముగ న
త్సంతాన మందిన • శాంతమూర్తి

స్థిరకృపాజలధియా ♦ శ్రీరావుసూర్యరా
ట్ప్రభువరేణ్యు ననుంగు ♦ బావమఱఁది

గీ. దామెరకులాబ్ధిచంద్రుఁ డు ♦ దారగుణుఁడు
విపులకీర్తి సీతారామ ♦ విబుధవర్యుఁ
డచ్చు వేయించె నిది వ్రాయ ♦ హెచ్చరించె
నాయురారోగ్యభాగ్యము ♦ లనిశ మొసఁగి
కృప నితని బ్రోచుఁగాత స ♦ ర్వేశ్వరుండు.

చ. ఇదె ప్రథమంబు గావున మహీజనులార! ముకుందభక్తినా
మదిఁ జొరఁబాఱి నన్నిటులు మాటికిఁ బ్రేరణఁ జేయఁ జేయనే
నిది లిఖియించినాఁడఁ గృప నిందలి దోషము లెన్నఁబోకుఁడీ
సదమలభక్తితోడ మిముఁ సారెకుఁ బ్రాంజలిఁ జేసి వేఁడెదన్.

శ్రీ

దీనపోషకశతకము.

ఉ. శ్రీరమణీయవైఖరులఁ ♦ జెన్నలరారుసమస్తలోకముల్
భూరితరప్రభావమునఁ ♦ బొల్పెసఁగన్ సృజియించి జీవనా
ధారము సర్వజీవుల కు ♦ దారతఁ గల్పనఁ జేసి ప్రోచునిన్
జేరి భజింతు నెప్డుఁ గృప ♦ చే ననుఁ బ్రోవఁగ దీనపోషకా.

ఉ. ఎన్నఁగ శబ్దసౌష్ఠవము ♦ నించుకయేని నెఱుంగఁడంచుఁదాఁ
జెన్నగుశాస్త్రముల్ పఠనఁ ♦ జేసినవాఁడును గాఁడటంచుసం
పన్నత లేదటంచు నను ♦ మాటికి దూఱక సత్వరంబ నా
విన్నప మాలకింపు మవి ♦ వేకవిభేదక దీనపోషకా. 2

చ. అమలచరిత్ర! లక్ష్యముల ♦ నారయలేదు; సువృత్తగీతమా
ర్గము గమనింపలేదు; కవి ♦ రాజుల సేవ లొనర్పలేదు; నే
మమునఁ ద్వదంఘ్రియుగ్మము నె ♦ మానసమందిడి నీకృపాతిశే
కమున రచించుచుంటిఁ గృతిఁ ♦ గైకొని ప్రోవవె దీనపోషకా.

చ. నిలుకడ లేదు నామదికి; ♦ నేర్పు హుళిక్కి; వివేకమందునా
తలఁపఁగరాదు; సత్యమది ♦ దబ్బర; శాంతము నాస్తి; విద్యదాఁ
గలఁగొనుమింత; గౌరవము ♦ కానఁగరా దిఁక మందుకైన నిన్
దలఁచెద లోప మెంచకయె ♦ దాసుని బ్రోవుము దీనపోషకా.

చ. కుటిలుఁడ దుష్ప్రచారుఁడను గ్రూరుఁడ దుష్టుఁడ దుర్మదాంధుఁడం
బటుతరకార్యలంపటుఁడఁ బాపుఁడ శాంతవిహీనచిత్తుఁడన్
నటకుఁడ గర్వశీలుఁడ నన్యాయవిదూరుఁడ భక్తిహీనుఁడన్
దిటముగ వేఁడుచుంటి నను దీనుని బ్రోవవె దీనపోషకా. 5

ఉ. ఎక్కడ నిల్చియుండినను నేదరి కేగిన నేమి చేసినన్
జిక్కని నీకథామృతమె చేరల జుఱ్ఱఁగ మానసంబున
న్నిక్కముగాఁ దలంచితిని నేర్తునొ నేరనొ దేవ! కావునన్
మక్కువతోడ నాకు దృఢమానస మీఁగదె దీనపోషకా.

ఉ. ఎందఱు నిన్నుఁ గొల్చి తరియించిరి పూర్వులపూర్వవైఖరిం
గొందల మంద కిప్డు నినుఁ గోరి భజించెద నేను నాగతిన్
వందనముల్ గ్రహించియఘపాశములన్ దెగఁగోసి వేగమే
సుందరరూప! నన్నుఁ గృపఁ జూడఁగ వేఁడెద దీనపోషకా.

ఉ. దిట్టల జ్ఞానశీలుర సుధీరులఁ బ్రోచుట లెక్క గాదు నిన్
గట్టిగఁ బూజసల్పు కవిగంతరగందల నెల్లప్రొద్దుఁ జే
పట్టి సుఖంబొసంగి కృపఁ బాలన సేయుట లెక్కగాదు నా
యట్టిజడాత్ము నల్పగుణు నారయుటే కద దీనపోషకా. 8

ఉ. ఎంతవిపత్తు చేకుఱిన నేగతినైనను దేవదేవ! మీ
చింతనఁ జేసి శాంతతనుఁ జెందఁగఁ గోరెద నంతె కానియా
వంతయు మాఱుత్రోవమనసారఁగ ద్రొక్కఁ దలంపఁగాన నా
వంతను దీర్చి బ్రోవుమిఁక పాపవిమోచక! దీనపోషకా. 9

చ. గురుతరభోగభాగ్యములఁ♦గోరుతలం పిసుమంత లేదు; ని
ర్జరతయుఁ గామసౌఖ్యములు♦రాణవహింపఁగ నెంచ లేదు;భా
సుర మగునీదయాసుధను♦జొక్కఁగఁ జేసి యనంతరంబు న
త్వరముగ నీదుప్రా పొసఁగఁ♦బ్రార్థనఁ జేసెద దీనపోషకా.

ఉ. ఏటికి నన్నిటు ల్విడిచె♦దే నవివేకుఁడ నైతి నంచునా
చీటికి మాటికి న్విసువు♦చెందెదు నిన్ స్మరియింప నంచునా
గోటుఁదనాన నే ఖలులఁ♦గూడి చరింతునటంచు నామతిం
కేటి కసడ్డ సేయ నిటు♦లేర్పడఁ జెప్పుమ దీనపోషకా. 11

చ. సకలచరాచరంబులను♦సారెకుఁ బాలనసేయఁజాలునీ
కొకమనుజాధమాధముని♦నోము టదెంతటికార్యమౌనునా
కిఁక శరణంబు వేఱె కల♦దే భవదంఘ్రులు గాక యోజగ
త్ప్రకటితకీర్తి భక్తజన♦పాపవిమోచక దీనపోషకా. 12

ఉ. పెన్నిధిఁ గన్నపేదగతి♦వే జయమొందిన భీరుకైవడిం
గ్రన్నన మూడులోకములఁ♦గాంచినయంధునిభాతి, సత్యశం
పన్న! త్వదీయనామమును♦భక్తిఁ బఠింపుచునున్నవేళ నే
నెన్నఁగరానిసంతసము♦నెంతయుఁ బొందుదు దీనపోషకా.

చ. పలు కొకరీతి నుండును స్వ♦భావ మొకానొకదారిఁ జేరునా
తలఁపొక చోటనుండు మతి♦ధ్యానము వేఱొకమార్గమందునన్
దలకొనుచుండుఁ గావున ను♦దారకృపామతితోడ వేగ ని
శ్చలమతి నాకొసంగి యిఁక♦సాఁకగదే నను దీనపోషకా.

ఉ. ఏరును బోధఁజేసి వచిౕయింపఁగలేదు త్రిలోకవంద్య! నిన్
జేరి భజింపుమంచు; వినుౕచెచ్చెరఁ జెప్పెద నామనంబుసం
సారము వీడనేరక విౕచారములన్ దగులంగలేక నిన్
గోరి స్మరించుచుంటి ననుఁౕగూరిమిఁ బ్రోవవె దీనపోషకా.

చ. ఇదితనభార్యయంచు మఱిౕయీతఁడు పుత్త్రుఁడు మిత్త్రుఁడం [చుఁ దా
నెది గన దాని నమ్మితనౕదేయనిమోహనిమగ్నుఁడౌచు నె
మ్మది స్మరియింపఁడెప్పుడునుౕమానితమౌభవదీయనామము
మ్మది నరుఁడేగునొక్కరుఁడెౕతోడొకఁడైన కెద్దియు దీనపోషకా.

చ. ఖలులయినన్ ద్వదీయపదౕకంజములన్ దమినొక్కమాఱుతా
రెలమి భజించి సౌఖ్యము లౕనేకముగాంచిరటంచు వింటివా
రలఁ గృప నేలినట్టులె బిౕరాన ననున్ గరుణించి బ్రోవుమో
కలుషవిదూర! భక్తజనౕకామితదాయక! దీనపోషకా. 17

ఉ. వాసి తొఱంగి యెన్నొ యపౕవాదములన్ బ్రకటించియిద్ధర
న్నాసరివారు లేరనుచుౕన్యాయపథంబును జేరకుండితిన్
దాసునితప్పు దండమునఁౕదప్పక వాయునటందు రిగాన నీ
దాసునితప్పు సైపఁగదెౕదండముఁ గైకొని దీనపోషకా. 18

ఉ. ఎప్పుడొ చూతమంచు మొఱౕలెప్పుడొ విందమటంచు నెంచినా
చొప్పుఁదలంపకెయ్యెదియొౕచోద్యముఁజూచెడివానిభంగిమా
యప్పరొ జాగుఁజేసెదవుౕన్యాయమెయిట్టులు పేక్షఁజేసియో
యొప్పులకుప్ప? భక్తుఁ గృపౕనోమక యుండకు దీనపోషకా.

చ. సుచిరమైనయుక్తియును ♦ మూరిజనంబులపైఁ బ్రపత్తియున్
గురుజనపార్థివోత్తములఁ ♦ గూరిమిమీఱఁగఁ గొల్చుభక్తియుం
బరయువతీధనాదులను ♦ బాప మటంచుఁ ద్యజించుశక్తియుం
దిరముగ నాకొసంగి నను ♦ ధీరునిఁ జేయవె దీనపోషకా. 20

చ. అరయఁగ నీతిదూరులు ని ♦ రక్షరకుక్షులె యయ్యుఁ గొందఱీ
ధరణి ననేకరీతుల వి ♦ తండపువాదములన్ ఘటించి సు
స్థిరమతులైనవారలకుఁ ♦ దీఱనికీ డొనరింపఁ జూచుచుం
దురుగద యట్టివారిపెను ♦ ధూర్తతఁ బాపవె దీనపోషకా 21

చ. ఎఱుఁగక చేసినాఁడ నని ♦ యీశ్వర! కాఁపఁగ నేమికార్యమే
నెఱిఁగియుఁ జేసి పేర్చితి న ♦ నేకదురాగతకార్యముల్ సదా
తఱుఁగనిభక్తితోడ నినుఁ ♦ దప్పక కొల్చెదఁ గాన నాకిఁకన్
డిరమగుజ్ఞాన మిచ్చి కృపఁ ♦ దేర్పఁగదే నను దీనపోషకా. 22

ఉ. పుట్టినదాది నీవఖిల ♦ భోగములన్ ఘటియించి మమ్ముఁ జే
పట్టి యనేకభంగులను ♦ బాలనఁ జేయఁగలేదె యిప్పుడీ
విట్టు లుపేక్షఁ జేయుటకు ♦ నేమికతంబో యెఱుంగ మేము, నీ
వెట్టులు చేసినన్ గృపఁగ ♦ నే మది నెంతుము దీనపోషకా.

ఉ. ఈఁదుచు దుఃఖవారినిధి ♦ నేదరియుం బొడఁగానలేక ని
న్నాదటఁ గానలేక మన ♦ సారఁగఁ బూజ లొనర్పలేక నే
నాదిఁ జరించినాఁడ విను ♦ మవ్యయ! మందునిరీతి నిప్పుడే
నీదరిఁ జేరినాఁడ నిఁక ♦ నేరము లెంచకు దీనపోషకా. 24

చ. మనమునఁ బుట్టినొక్క యనుమానము నేఁడది విన్నవించెదన్
విను మవధానచిత్తమున విశ్వమయుండ! జగద్గురుండ! నీ
వనయము సర్వజీవుల సమాదరణంబున సృష్టిఁ జేసియుం
గన వొకరీతి నందఱను గారణ మేమగు దీనపోషకా. 25

ఉ. పండితు లైనవారలు సభాముఖమందు సునీతిమార్గముల్
దండిగ బోధఁ జేయుచు ముదంబు జనాళికొనర్పగుర్మదో
ద్దండత వారిఁ జేరక యధర్మపుమార్గములం జరించి నే
మెండుగఁ దప్పఁ జేసితి క్షమింపవె మ్రొక్కెదదీనపోషకా.

చ. తనయుఁడు దుర్బుద్ధివాఁడయిన, ధర్మపథంబును వీడియుండినన్
జనపరిదూషితుం డయినఁ జాలఁ గురూపుఁడు నైనఁ బ్రేమచే
జనకుఁడు వీఁడ నెంచఁడను చందమునన్ భవదీయపుత్రుఁడం
గనికర మొప్ప నన్నెపుడుఁ గావఁగ వేఁడెద దీనపోషకా.

చ. దినమున కొక్కమాఱయిన దీరిక లేదు నినున్ భజింపఁదా
ననువుపడంగ నాదుహృదయం బెట్కో చని రాదు దానివే
గను మఱలింప శక్తి నహి కావునఁ బ్రేమ నొసంగి ప్రోవుమా
యనయముఁ గొల్తునీదుచరణాంబుజయుగ్మమె దీనపోషకా.

ఉ. ఇప్పుడు రాజకార్యము లనేకముగా లభియించెఁ గాన నిం
కెప్పుడొ చూతమంచు మది నెప్పటికప్పుడె యూహఁ జేసి ని
న్నొప్పుగఁ బూజ సల్పకిటు లూరక పుచ్చితి దీర్ఘకాల మే
నిప్పుడు కొల్వవచ్చితి నికేగతిఁ బ్రోచెదొ దీనపోషకా. 29

ఉ. ఒప్పుగ నీదుపాదభజ♦నౌషధి యెప్పుడు లభ్యమౌనొ నా
కప్పుడె కిల్బిషజ్వర మ♦దంతయుఁ బాసిచనుఁ మహాత్మ! నా
కెప్పటికిం దదీయరుజ♦నింక ఘటింపఁగ నెంచఁబోకు, నీ
యప్పనఁ దాల్తు నౌదలను♦హామహితాత్మక! దీనపోషకా.

చ. తనయుఁడు తెల్విలేమిఁగడుఁ♦దప్పొనరింప క్షమించి తండ్రియా
తనిఁ గృప నెంచి ప్రోచుట వి♦ధాయక మైచనునట్లుగాక యా
తనయుఁడవజ్ఞుఁడై నమతి♦తండ్రియుఁ గ్రోధమునూనియుండు నే
కనికర మేది? విశ్వజనకా!♦శుభదాయక! దీనపోషకా. 31

ఉ. ఒల్లను వస్తువాహనము♦లొల్ల ధనం బవినీతిమార్గ మే
నొల్లఁ బరాంగనార్థముల♦నొల్లను నాస్తికకోటిఁ జేరఁగా
నొల్లఁ ద్వదంఘ్రిపద్మముల♦నోడక నిత్యముఁ గొల్చుటొక్కటే
యుల్లమునందుఁ గోరితి మ♦హోన్నతిదాయక! దీనపోషకా.

చ. అమితజగన్మహాలయుఁడ♦వై చెలువొందుచు భూతకోటిసే
మముల దయార్ద్రచిత్తమున♦మాటికిఁ గూర్చుచుఁ బ్రోచు [నిన్ను నే
మమున మనంబులోపల స♦మంచితభక్తి భజింపలేక, నీ
కమరుప నేటికయ్య యొక♦యాలయముఁ భువి దీనపోషకా.

ఉ. రక్షణ సేయఁజాలు వని♦రాజసవృత్తిని బూని నిన్ను సం
రక్షకు దూతినాఁడ నని♦ప్రాజ్ఞుఁడఁగా ననిత్రోయకుండనఁ
రక్షణఁ జేయవే వరద!♦రాజితపాండుయశోవిశాల! నా
పక్షముఁ జేరి నీవతికృ♦పామయదృష్టిని దీనపోషకా. 34

చ. అతులమహీధరాధరము ♦ లన్నియుఁ బైఁబడనోర్వవచ్చు, సం
చితఫణిరాజదంష్ట్రములఁ ♦ జెచ్చెరనూడ్పఁగవచ్చు మానవుం
డతులగభీరమైనలవ ♦ ణాబ్ధిఁ దరిం గన నీఁదవచ్చుఁ దా
సతతము నింటిపోరుఁ బడ ♦ శక్యముగా దిల దీనపోషకా. 35

ఉ. ఈసున నెల్లవేళఁ జరి ♦ యించుచు నూరక లేనిపోనియా
భాసపుఁగార్యముల్ సలిపి ♦ పల్మఱు వాదములాడుచుండి తా
గాసిలఁజేయు స్త్రీఁగలసి ♦ కాపురముం బొనరించుకంటె, స
న్న్యాసమె మేలుగాదె భువి ♦ నార్యజనావన! దీనపోషకా.

చ. సదమలభూరిసంపద ల ♦ సంఖ్యముగాఁ గనియున్న నేమి, సం
ముదమొదవంగ నెంతయున ♦ పూర్వపురీతిసమస్తశాస్త్రముల్
సదివిన నేమి, భూతదయ ♦ సాలకయుండిన నెల్ల వ్యర్థమౌఁ
గద కరుణాకరా! భువన ♦ కారక? యాశ్రితదీనపోషకా. 37

ఉ. కావున దేవదేవ! నను ♦ గాపురుషావళిఁ జేర్పకుండ, నే
జీవమునైనఁ బ్రేమమునఁ ♦ జిత్తమునం దలపోయుజ్ఞానమున్
వావిరిగా భవచ్చరణ ♦ వారిజముల్ హృది నిల్పి నిన్సదా
భావనఁజేయుభక్తియుఁ గృ ♦ పామతి నీయవె దీనపోషకా. 38

ఉ. నీదయచేత నేగద య ♦ నేకు లనేకవిచిత్రలీలలన్
ప్రోదిగఁజేయుచుందురు ♦ పూర్వపుయంత్రములన్ మహాద్భు
పాదన సేయుభవ్యతర ♦ వస్తువిశేషములన్ సమర్థులై [తా
ను లేకయున్న నిఁక ♦ నేర్పరి యెవ్వఁడు దీనపోషకా. 39

చ. హరియనికొందఱున్ మఱియు♦నంతుఁడవంచుఁ గొందఱున్ [మహా
పురుషుఁడ వంచుఁ గొందఱును♦బూజ లొనర్చుచునుందు [రైన నీ
బరమపితా! ప్రభూ! యని య♦పారముదంబునఁ గొల్చు [వాఁడ నీ
దరిఁ గనఁజేసి నన్నుఁ గ ను♦దారకృపన్ గను దీనపోషకా.

ఉ. ఓసుగుణావతంస! కరు♦ణోదధి! యోయఘనాశకారణా
యోసకలార్తిభంజన య♦హోబుధరంజన! యోనిరంజనా
యోసుకవీంద్రపాల! మహి♦మోజ్జ్వలశీల! కృపావిశాల!నా
గాసి దొలంచి నన్ను దయఁ♦గాంచుటతప్పొకొ దీనపోషకా.

ఉ. ఏమని నిన్నుఁ బిల్వవలె♦నెట్టులు పూజ లొనర్పవచ్చు నీ
కేమి ప్రియంబు దేవ! నిను♦నెట్టులు కొల్వవలెన్ సతంబు నీ
ప్రేమకుఁ బాత్ర మెయ్యదియొ♦ వేమఱు వేఁడినఁ బల్కవ [య్యొ నా
కేమియుఁ దోఁచ దియ్యెడని♦కేగతిఁ బ్రోచెదొ దీనపోషకా.

ఉ. ఎవ్వనిభావ మెట్టిదియొ♦యెవ్వనిబాహ్యపుఁజేఁత లెట్టివో
యెవ్వనిమాన మెట్టిదియొ♦యెవ్వనిపల్కులయర్థ మెట్టిదో
యెవ్వనిసత్య మెట్టిదియొ♦యెవ్వనిలోఁ గలకార్య మెట్టిదో
యెవ్వ రెఱుంగనేర్తు రివి♦యీవె యెఱుంగుదు దీనపోషకా.

ఉ. ఉత్తమ మైనజన్మ మిల•నొందినవాఁడ నటంచు నెంచి నే
మత్తిలి కూ్రరకార్యములె•మాటి కొనర్చుచునెప్పుడేనినుం
జిత్తమునం దలంపక యొ•చీరక యే వృథ చేసినాఁడ నీ
చిత్త మిఁ కేమి చేసినను•జెప్పితి నంతయు దీనపోషకా. 44

చ. ధనమును వీడి భక్తియను•దివ్యము నే మదిఁగోరి స్త్రీలప్రా
పును విడనాడి నిన్నుఁ బరి•పూర్ణుని బ్రాపుగ వేఁడియన్యపూ
జనముల మానిత్వచ్చరణ•చారుతరాంబుజపూజసల్పుచుం
దినములఁ బుచ్చునాతఁడెతు•డింగను మోక్షము దీనపోషకా

చ. పరమదయాకరుండ నిను•భక్తినిఁ గొల్చెడివారి కాదిలోఁ
దఱచుగఁ గష్టజాలములఁ•దారిచి పిమ్మట సౌఖ్య మిచ్చినం
బరపడుచుందు వాదిఁ బసి•బాలుని నొవ్వఁగఁజేయకున్నఁ గొం
దఱ కిల ముద్దురా దనుని•దర్శనముంబలె దీనపోషకా. 46

చ. సిరిగలవాఁడు రాజసము•చేఁ దనధాన్యపుగాదెనెన్నఁడో
బెఱికెడునంతదాఁక నిల•బీదల ప్రాణము నిల్చు బెట్లు, ని
ర్భరతరఘోరకష్టములు•పైఁబడె నిల్వ నశక్యమంచు నిఁ
గర మనురక్తి వేఁడితిని•గాంచఁగదే దయదీనపోషకా. 47

ఉ. వారును వీరు నన్నని య•వార్యముగా నను నవ్వసాగి రేఁ
శేరఁగ నీదుభక్తుల, ని•నీ యని రోయుచు నుక్కుదక్కువె
వ్వారెటులెట్టిపల్కులను•బల్కిన, శాంతివహింతుఁగాని, నిఁ
గూరిమిమీఱ నామదినిఁ•గొల్వక యుందునే? దీనపోషకా.

ఉ. ఎల్లజగంబు లేలుపర♦మేశ్వరుఁ డీవొకరుండ వంచు నే
నెల్లయెడం ద్వదన్యగతి♦నెంచక సంచరణంబుఁ జేసి నా
తల్లియుఁ దండ్రి వీవయని♦తప్పక ప్రార్థనఁ జేసినాఁడ నా
యుల్లముఁ జల్లఁజేసి కరు♦ణోదధిఁ దేల్పవె దీనపోషకా. 49

ఉ. కోమలి లేనిగేహమును♦కోకిలగానము లేనిమావియున్
భూమివిభుండు శూన్య మగు♦భూమియు, మంత్రివిహీనరా
[జ్యమున్
సోముఁడు లేనిరాత్రియును♦సూర్యుఁడు లేనిదివంబు,సర్వదా
నేమము లేనిభక్తియును♦నిష్ఫల మౌఁగద! దీనపోషకా.50

చ. తనదగుయౌవనంబు పర♦దారయెడన్ వృథ సేఁయునాతఁడుం
దనధనమున్ సుపాత్రమున♦దానము నర్పనిమూఢచిత్తుఁడుం
దనయొకిమీనికార్యములఁ♦దప్పక సేయనిక్రూరుఁడు న్సదా
నినుఁ గొలువంగలేని యవి♦నీతుఁ డిఁ కేటికి? దీనపోషకా.

చ. పరులస్వభావముం దెలిసి♦భవ్యగతిం జరియించుయుక్తియున్
సరసమృదూక్తిని న్పొగడఁ♦జాలిననిర్మలమైనభక్తియున్
కర మనురక్తి నీపనుచు♦కార్యములం బొనరించుశక్తియున్
గరుణ నొసంగి కావఁగదె♦గర్వవినాశక! దీనపోషకా. 52

చ. ఇదివఱ కెన్నఁడేని నను♦నీతఁడు ప్రార్థనఁ జేసెనా యటం
చెదను దలంచి సన్నిటుల♦నీసునఁ బ్రోవక యుంటివేమొ, తా
నది యిది తల్లిదండ్రులను♦నాత్మజుఁ డాఁకలిఁ గొన్నయప్పుడే
వదలక కోరుఁగాదె? భవ♦బంధవిమోచక! దీనపోషకా. 53

చ. నిలయముఁ గాంచినంత గృహి•ణీమణి నేరుపునెల్లఁగాంచఁగాఁ
గల మధికారపద్ధతులఁ•గాంచఁగఁ దద్విభుకీర్తి తెల్లమా
దలప నవెంతకాని వర•దాయక! మాతర మౌనె? నీదుభ
క్తులఁ గనినంతఁ బోల్చుటకుఁ•గోవిదవందిత! దీనపోషకా.

చ. నిను మది నమ్మియుంటిఁ గృప•నేరము లెన్నకుమంటి, నేభవ
త్తనయుఁడ నంటి నెల్లపుడు•దప్పక నిన్నె భజింతు నంటిన
న్ననయముఁ బ్రోవుమంటినిఁక•నన్యులవేఁడఁగఁ బోవనంటి,యా
తనలను జిక్కియుంటి నిదె•దాసుఁడ నంటిని దీనపోషకా. 55

చ. నినుఁ గొలువంగ లేదొ మఱి•నీపదసేవ లొనర్ప లేదొ, నా
కనిశము దిక్కు నీవె యని•యార్తిని బిల్వఁగ లేదొ,నిన్నుఁగీ
ర్తనములఁ బాడ లేదొ వర•దాసులగోష్ఠిని గూడ లేదొ,నా
కనులకుఁ గానరాకునికిఁ•గారణ మేమొకొ? దీనపోషకా. 56

చ. మునుపటియార్తరక్షణము•మూలనుడాఁగెనొ యట్లుగాక నా
నినదము కర్ణశూల మయి•నీచెవి నాఁటెనొ, లేక మూర్ఖు నీ
తనిఁ గృపనెంచు టేమి యని•తావకచిత్తమునం దలంచి, న
న్ననయము వీడియుంటివొకొ•న్యాయమె నీకిది దీనపోషకా

చ. అనుపమయజ్ఞముల్ జపము•లర్చలు నిష్ఠలు యోగ మంత్రము
ల్జనపరివర్జనంబు సుక•ళత్రసుతాదివిసర్జనంబు నుఁ
ఘనవిపినంబుఁ జేరఁ జని•కాయముఁ గూరలె మెక్కుటల్ నిను
న్మనన మొనర్చుకంటెఘన•మాయవియన్నియు దీనపోషకా.

ఉ. రెండవయాశ లేదు విను • జేపును మాపు మనంబులో నిను
న్మెండగుభక్తితోఁ దలఁతు • మేటివదాన్యుఁడ వై చెలంగు నీ
యండనె నిల్చి నీదుచర • ణాబ్జములే తమిమీఱఁ గొల్వఁగా
దండిగ నీకటాక్ష మిడి • ధన్యుని జేయవె దీనపోషకా. 59

చ. ఇతరులకష్టముల్ తనవి • యే యని యెంచు చధర్మమార్గని
ర్గతుఁడగుచున్ క్షమాదిగుణ • రాజితకీర్తివిశాలుఁ డౌచు సం
తతహితసూనృతవ్రతవి • ధానపరుం డగుభూతలేంద్రునిన్
స్తుతియొనరించుచుంట నిను • స్తోత్రము చేయుటె దీనపోషకా

ఉ. కొల్లలుగా ధనం బిడుచుఁ • గూరిమిఁ బ్రోచు నృపాలమౌళిఁ జా
నుల్లమునం జరింపక మ • దోద్ధతి నిక్కుచు విఱ్ఱవీఁగుచుం
గల్ల నిజంబటంచుఁ బలు • కన్ వెనుదీయఁడు మూఢమానవుం
డిల్లలుకంగఁ బందువగు • నే యని యెంచక దీనపోషకా.61

ఉ. అల్లదె విత్త మంచు మఱి • యల్లదె బాంధవమిత్రకోటి యం
చల్లదె భార్య యంచిటుని • రంతరమున్ దలపోయుచుందు నా
యుల్లము చంచలం బుడుగ • కున్నది గావున వేఁడువాఁడనో
సల్లలితప్రభావ మదిఁ • జక్కఁగ దిద్దవె దీనపోషకా. 62

చ. అలుక లిఁకేటికయ్య శర • ణాగతరక్షకు మేటివయ్య, నిన్
బలుమఱుఁ గొల్తునయ్య ననుఁ • బాలనసేయఁగదయ్య పాపము
ల్దలకొనియున్నవయ్య నను • లాఁతిగఁ జూడఁగ నెంచకయ్య నిన్
దెలియఁగ నేరనయ్య కడు • దీనుఁడ నేనయ దీనపోషకా.

చ. అకట భవత్తనూజుఁ గృప♦నారయుటల్ ఘనమా? పరాక? నీ
కిఁక భరమా? చిరాక? మఱి♦ యేమికతంబు చలంబు నూనిన
న్నొకట భవాబ్ధిమధ్యనిడి♦ యూరక చూచుచుఁ బ్రేమమీఱఁగా
వకయిటు గాసి శేయఁ దగ♦వా పగవాఁడన? దీనపోషకా.

చ. ఎవరిని వేఁడికొందు మఱి♦ యెవ్వరిఁ జేరుదు నెందుఁ జొత్తు నే
నెవరిపదాంబుజంబుల న♦హీనమతిం గొలువంగ నేర్తు న
న్నెవ రిఁక దిద్ది తీర్చి కృప♦ నేలుచు రక్షణ సేయువారు నా
కెవ రిఁక దిక్కు నీవెసుమి♦ యీశ్వర? సర్వము దీనపోషకా.

ఉ. నీదయ, నీయుదారతయు♦ నీమహనీయత, నీవిలాసముల్
నీదగుపాలనంబు మఱి♦ నీవిలసన్మహిమాతిరేకముల్
నీదు క్షమాదికౌశలము♦ నీదగుధీరత, నాకశక్యమాఁ
గాదె నుతింప లోకజన♦కా! పరమేశ్వర! దీనపోషకా. 66

ఉ. చూడఁగఁ జూడఁగా మిగులఁ♦ జోద్యములై వెలుఁగొందుచుండు
జాడలరీతులన్ దెలియ♦ సాధ్యమె మానిగణంబుకేనిన్ [నీ
బాడఁగ నాసగ్గెడిని♦ భావము పొంగెదు నిన్ దలంప నీ
వాఁడను నన్నుఁ గావవె శు♦భంబులఁ గూర్చుచు దీనపోషకా.

ఉ. నమ్మితి నామనంబున న♦నారతమున్ గడు భక్తితో నినున్
నమ్మతితోడ నీభజన♦ సల్పుచు నుంటిని నెల్లవేళలన్
నెమ్మదిలోఁ గృపామయుని♦ నిన్ గనఁగోరుచునుంటిఁ గాన నా
కిమ్మహి దారి దెల్పి నను♦ నేక్రియఁ గాచెదొ దీనపోషకా. 68

చ. వినశ్రవణేంద్రియంబులును♦వీక్షణముంబొనరింపనేత్రముల్
ఘనసుమవాసనాద్యఖిల♦గంధములల్ గన నాసికన్ సుపూ
జన మొనరింపఁ జేతులను♦జాలఁగఁ బ్రేముడిపూఁకొసంగని
న్ననయముఁ గొల్వలేము మది♦నారయఁజాలముదీనపోషకా.

చ. పరసతిఁ గూర్మిఁగోరుటలు♦పానమునందభిలాషముంచుటల్
కరమును గ్రౌర్యచౌర్యములు♦గల్గిసదాచరియించుచుండుటల్
బెరిమను గోళ్లపందెముల♦వెన్కొనుటల్ పలలంబు మెక్కుటల్
ధర నెవఁ డెంచు నాతఁడు వృ♦థా చెడిపోవఁడె దీనపోషకా.

చ. ఇనుఁడు వెలుంగుచున్ గువల♦యేశుఁడు వెన్నెలఁ గాయుచు [న్సదా
వసనిధి మేఱనిల్చుచును♦వారిదముల్ సుఖవృష్టిఁగూర్చుచున్
ససలను, బండ్లు, నీడల, న♦నారతమున్ దరులిచ్చుచున్ భవ
ద్ఘనతరమైనసత్కృపనె♦గానము సేయును దీనపోషకా. 71

చ. పరులధనంబు గవ్వగతిఁ♦బల్కులుమానసమందునెంచుచున్
బరసతిఁ దల్లిపోల్కిఁ దన♦భావమునం దలపోయుచు న్సదా
సరసులచెంతఁ జేరి నిను♦సారెకు భక్తి భజించుచుండునా
నరవరుఁ బ్రోతుగాదె కరు♦ణామయదృష్టిని దీనపోషకా.72

చ. గరువముఁ జెందకుండఁగొఱ♦గానిపనుల్ ఘటియింపకుండనే
దురితము లాడకుండఁ బలు♦దుష్టులఁ గూడిచరింపకుండసో
దరులఁ ద్యజింపకుండఁ దలి♦దండ్రుల నెప్పుడుపీడకుండనన్
బరమకృపాతిరేకమునఁ♦బాలన సేయువె దీనపోషకా. 73

చ. అమితభయంబు భక్తియును♦నంచితరూపముఁగల్గి కష్టసౌ
ఖ్యములను భర్తతోడనొడి♦కంబుగఁదాఁగనుచుండి వంశవృ
క్షమునకు నాలవాలమగు♦సత్సతి వీడి పరాంగనారతిం
దమి ఘటియింపఁగోరును గ♦దా మతిమూర్ఖుఁడు దీనపోషకా

చ. అమరుననంటితోటఁగని♦యందుమదించిన హస్తియొండు దు
ర్దమగతిఁజొచ్చితద్వనము♦ధ్వంసముఁజేయునుదద్విధంబునన్
గుమతి యొకండు సజ్జనుల♦గోష్ఠిని దావడిఁ జేరి సాధుసం
ఘములకుఁ గీడొనర్చుఁగద♦కావర మూనుచు దీనపోషకా.

ఉ. వేసరి పొట్టకూటికయి♦వేవిధము ల్పచరించి యెన్నియో
వేసములన్ ఘటించి యవి♦వేకపుమార్గములన్ జరించితిన్
జేసినతప్పు పాయు మఱి♦చెప్పినమాత్రనె యంద్రుగాన నేఁ
జేసినతప్పు సైఁపు మిదె♦చేసెద నంజలి దీనపోషకా. 76

ఉ. దండ మవార్యకల్మషవి♦దారణ పండితసౌఖ్యకారణా
దండము సర్వథ క్తవర♦దానవిచక్షణ, దుష్టశిక్షణా
దండ మనంతకోటిశుభ♦దాయక! భవ్యజగన్నియామకా
దండ మనాథపాలక! యు♦దారగుణాధిక! దీనపోషకా. 77

చ. నిఖిలజగంబు నొక్కమొగి♦నీయెదలోన నణంగియుండు నీ
వఖిలచరాచరాళిబహి♦రంతరదేశములందు వ్యాప్తమై
యఖిలమునీవయౌచుఁగడు♦హర్షముఁగూర్చుచునుందువట్టిని
న్నఖిలముగాఁ దలంచితిఁక♦నారయవే కృప దీనపోషకా 78

ఉ. మానుగ నెల్లవేళలను♦మానసతీర్థమున న్వసించుచుని
న్గానఁగలేక కొంద ఱిలఁ♦గాశిఁ గయ౯ ఫణిరాజశైలముం
బూనికతోడ నేగి యటఁ♦బూజలొనర్పఁగనెంచుచుంద్రుసు
జ్ఞాని మనంబునందె నినుఁ♦జక్కఁగఁ గాంచునుదీనపోషకా.

చ. మొగటనుదోహదక్రియల♦మోఘముగానొనరింపకున్నచో
బిదపఁ గసంగఁజాల విల♦వృద్ధిని సస్యము లన్నరీతి, బా
ల్యదశనె జ్ఞానదోహదము♦నాత్మను బొందకయున్నభక్తి దా
ముదిమిని వృద్ధిఁగాంచ దిఁకఁ♦బూరుషకోటికి దీనపోషకా.

చ. ఎసయఁగఁ గాళ్లులేకె చరి♦యించెద వీవఖిలప్రదేశముల్
గనికర మొప్పఁ జూచెదవు♦కన్నులులేక యెసర్వలోకముల్
వినియెద వెల్లవేళలను♦వీనులు లేకయె యార్తనాదముల్
వినుతి యొనర్ప నాతరమె♦విశ్వమయు న్నిను దీనపోషకా.

చ. ఉదరము నించుకొంటకయి♦యోపికతోఁ బలువాడవాడలం
గదియుచు నేగినష్టయినఁ♦గాంచఁగలే దిసుమంత వంత, నేఁ
జెదరఁగలేకు పిమ్మట వి♦శేషపుటిక్కటు లెన్ని వచ్చినం
బ్రిదిలెడు పాపము ల్దలఁచి♦వేమఱు నామది దీనపోషకా.

ఉ. ఎంతటివిద్య యుండిన నొ♦కింతయు నమ్రత లేనివానికిన్
ఎంతధనంబు గల్గినను♦దృప్తి యొకింతయు లేనివానికిన్
ఎంతటి నేర్పుగల్గిననొ♦కింతయు శాంతము లేనివానికిన్
జింతలె కాక సౌఖ్యములు♦చేకుఱునే భువి దీనపోషకా. 83

ఉ. శ్రీలలితోక్తులన్ గృతి ర◆చించుకవిశ్రమ నత్కవీంద్రుఁడే
చాల నెఱుంగునన్యునకు◆సాధ్యమొకో, ప్రసవశ్రమంబుఁదా
సోలుచు బిడ్డలం గనుయ◆శోధంయే కనఁజాలుఁ గాని, గొ
డ్రాలెఱుఁగంగఁజాలునె ర◆వంతయుఁ దచ్ఛ్రమదీనపోషకా.

చ. మనవిని విన్నవించుటకు◆మానినులున్ దగుసేవకాళి, భూ
జనపతిమౌళిల నుండెదరు◆సారెకుఁ గొల్చుచు, విశ్వపాలనం
బును బొనరించునీకుఁ దల◆పోయఁగ భృత్యుఁడొకండు లేక యే
వినియెద వెల్లవారిమన◆విన్ గదు చోద్యము దీనపోషకా.

ఉ. చేరువనుండి దుష్టులకుఁ◆జేరనిదూరమున న్మలంగెడా
దూరములోన నుండియును◆దోఁచెదు డగ్గఱి భక్తకోటికిం
జేరఁగ నెంచఁబోవు నినుఁ◆జింతనఁజేయని క్రూరమర్త్యునిం
గోరక బ్రోవనెంచెద వ◆కుంఠితభక్తుని దీనపోషకా. 86

చ. లతికలు కోరుఁ బందిరి ని◆లాపతిఁ గోరును దీనుఁడుం బతి
వ్రత నిజభర్తనెప్పునెడఁ◆బాయకయుండఁగఁగోరుచుండునం
తతమును గోరు సింధువును◆దప్పక డాయనదుల్ వివేకి దా
నతులితభక్తిఁ గోరును ద్వ◆దంఘ్రియుగార్చన దీనపోషకా.

చ. ఒకజనపాలకుండె తను◆నొయ్యనఁ గొల్చినమర్త్యుఁ బ్రేమచే
సకలవిధంబులాసిరు ల◆సంఖ్యముగా నిడిప్రోచుచుండఁదా
వకశరణంబుఁ జొచ్చిమముఁ◆బాలన సేయుమటన్న వారలన్
సుకవులఁ బ్రోవవేమి కృపఁ◆జూడ వదేటికి దీనపోషకా. 88

చ. శరణనుభక్తకోటి ననిశం బనుకంపమతిం దలంచునీ
బిరుద మదేడకేగె నినుఁ జేర్కొన జాలితలంప నెంచవీ
పరమదరిద్రుఁ గాఁచుటొక భారముగా మదిఁ దోఁచియుండెనా
దొరలకు నిట్టిచంద మెదఁ దోఁచుట ధర్మమె దీనపోషకా.

చ. ఘనమయి నిర్వికారమయి కన్గొనరానిదియై యఖండమై
యణువయి,యద్వితీయమయి యంచితసత్యదయాస్వరూపమై
గొనబయి యపరిమేయమయి కోరిక లెల్ల నొసంగునట్టిదై
వినుతికి నెక్కు నీమహిమ విశ్వములోపల దీనపోషకా. 90

చ. అనయము నీదుభక్తనిచయంబులసఖ్యముగాంచియుంటయు
న్మనమున నెల్లవేళ నినుమన్ననఁ జేయఁగలట్టిభక్తియుం
గనఁబడు నెల్లరూపుల నఖండుని నిన్గనుదివ్యశక్తియుం
ఘనముగఁ గాంతు రీధరణిఁ గల్మషదూరులు దీనపోషకా.

చ. మునుకొని భక్తకోటిమునుఁ బ్రోచినమాటలు నిక్కమేని,ని
న్వినుతియొనర్చుదీనులను వీడఁగ నెంచనివాఁడవేని, స
జ్జననుతిపాత్రమై వెలయు సత్యమె రూపుగ నుంటివేని, న
న్మనుచుటలో నెఱుంగనగు మాట లిఁకేటికి దీనపోషకా.

చ. పరమపితా యటంచు నినుఁ బల్మఱుఁ బిల్చెడివారిభాగ్యముల్
నిరతము నిశ్చలాత్మలయి నీకథలే వినువారిహర్షముల్
గరమనురక్తితోడ నినుఁ గానముఁ జేసెడివారిరాగముం
దరమె నుతింప నేరికిని ధర్మవిధాయక! దీనపోషకా. 93

చ. సమముగ నెంచి చూడ ఫల•సంతతి నీకునొసంగుకంటె, జీ
వములను వ్రేల్చుకంటెసుమ•వర్గపుఁబూజలొనర్చుకంటెబల్
ప్రమదముతోడుతన్ హృదయ•పంకజపూజనిరంతరంబు నే
మమున ఘటించుచేమిగుల•మాన్యతఁగాంచునుదీనపోషకా

ఉ. కాలము మాఱె నీధరణిఁ•గాంతల తెల్వియుజాఱె, విద్యదా
బాలదశ న్వహించె నిఁక•భామలకు న్గతి గానరాదయో
చాలఁగ విద్యనేర్చి కడు•సౌఖ్యము లందఁగనెల్లచోటులన్
స్త్రీలసమాజము ల్వెలయఁ•జేయఁగదే దయ దీనపోషకా.

చ. అద నెద నెంచి లోకు లిల•నాత్మజలన్ ద్రపవీడియమ్మఁగా
సుదతుల, స్వీకరింప వర•శుల్కములన్ దమిదీఱఁ గోరఁగా
మొదలిడి రెల్లచోటుల న•పూర్వపుపద్ధతులన్ ఘటించి,యా
పదలను గూర్చుఁగా కివి శు•భంబులఁ గూర్చునెదీనపోషకా

చ. అరయఁగఁ గానరా వెచట•నార్యసమాజములన్వసించితో
శరణనువారిఁ బ్రోవ నెట•సాగితొ, పీఠపురీసమాజమం
దిరమునఁ గట్టివేసిరొకొ,•ధీరులు నీదగుభక్తు లట్టులేన్
గరమనురక్తితోడ నినుఁ•గాంచెద నచ్చట దీనపోషకా. 97

ఉ. గానము దుఃఖసంహరము•గానము సర్వసుఖప్రదంబునుం
గానము జ్ఞానదాయకము•గానము రోగనివారణంబునుం
గాన మఘార్తిభంజనము•గాన మహీస్థలి నెల్లవారునిన్
గానముఁజేసి సౌఖ్యములఁ•గాంతురు గావుత,•దీనపోషకా.

బ నెసరు ఱ ..

దనయులరీతి మమ్ముల ను♦దాంకృపామతి నల్లఁ
న్మని చెదురావు వేంకటకు♦మారమహీపతిసూర్యరాట్ప్రభుం
దనయుల,జాయ,బంధుల,ప్ర♦ధానుల,మిత్రుల,నాశ్రితాళి,ను
ర్వని గృపతోడఁ బ్రోచుటలు♦ రెండవకోరిక దీనపోషకా.

చ. వినయమునిమీఱ నొక్కఁడవె♦విశ్వమయుండవు నీవటంచు ని
న్ననయము వేఁడినందులకు♦నైహికసత్ప్రథమ్ముఁ ఘటించియు
ర్వని సుఖయింపఁజేసి యటు♦పిమ్మట నీదరిఁ జేరఁదీసి నా
తనివి చనంగ స్వర్గమిడఁ♦దక్కిన కోరిక దీనపోషకా. 102

ఉ. మంగళమాత నీకు శుభ♦మంగళమాతఁ గవీంద్రకోటికిఁ
మంగళమాత నీకృపకు♦మానులకు న్మఱి భక్తపాళికిఁ